ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 05 జనవరి, 2024 | పేజీలు 7

## 100 కాల్‌తో దొంగను పట్టుకున్న ఎఎస్‌పి రాజేష్ మీన



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** తెల్లవారుజామున నారాయణ్ రెడ్డి మార్కెట్ వద్ద మ్యాక్స్ మొబైల్ షాప్ తాళాలు పగలు కొట్టి దొంగతనానికి ప్రయత్నం చేయుచున్నాడని దగ్గర లోఉన్న వ్యక్తి ఆ షాప్ యజమానికి కాల్ చేస్తాడు.షాప్ యజమాని వెంటనే 100 డెయిల్ ద్వారా పోలీసులకి సమాచారం ఇవ్వటం జరిగిందని అన్నారు.తక్షణమే నిర్మల్ ఏ ఎస్ పి రాజేష్ మీన నైట్ పెట్రోలింగ్ లో ఉన్న ఎస్ఐ సందీప్,పెట్రోల్ కార్ వారిని తో తనే స్వయంగా వెళ్లి కాల్ వచ్చిన 5 నిమిషాల లోపే అట్టి దొంగని పట్టు కోవటం జరిగిందని తెలిపారు.నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దంగతనానికి పాల్పడిన వాడు మైనర్ కావటం వలన జువినల్ కోర్టులో ప్రవేశపెట్టారు.జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిలా రాజేష్ మీన ఐపిఎస్ తానే స్వయంగా తక్షణమే స్పందించి తనతో పాటు తీసుకెళ్లిన సందీప్ ఎస్.ఐ,మహేందర్ పిసి,ప్రవీణ్ పీసీ లను తీసుకెళ్ళి దొంగతనం జరుగుకుండా ఆపటే కాకుండా దొంగని పట్టుకొన్నారని,ప్రశంసించారు.

# గ్రామీణ విద్యార్థులు ఉన్నత ఆశయాలను కలిగి ఉండాలి...



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** గ్రామీణ విద్యార్థులు ఉన్నత ఆశయాలను కలిగి మాదక ద్రవ్యాలు మరియు మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణం కోసం పాటుప డాలని కాకతీయ సాండ్ బాక్స్ వ్యవస్థాపకులు రాజురెడ్డి అన్నారు. శనివారం ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ, నిజామా బాద్ డివిజన్ ఆద్వర్యంలో మాదక ద్రవ్యాలు, మత్తుపదా ర్థాలకు వ్యతిరేకంగా జనవరి 4, 2025న ఉమ్మడి నిజామా బాద్ జిల్లా స్థాయి సైన్స్ క్విజ్ 2025 పోటీని నిజామా బాద్ ఖలీల్‌వాడిలోగల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించారు. కామారెడ్డి , నిజామాబాద్ జిల్లాల నుంచి 71 పాఠశాలల నుంచి 552 మంది విద్యార్తులు పోటీలలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా కాకతీయ సాండ్ బాక్స్ వ్యవస్థాపకులు రాజురెడ్డి, విశిష్ట అతిథులుగా జిల్లా విద్యా శాఖ అదికారి అశోక్, అడిషనల్ డిసిపి బస్వారెడ్డి, డాక్టర్ విశాల్, రిటైర్ట్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సుజనిరెడ్డిలు పాల్గొన్నారు. అడిషనల్ డిప్యూటి కమిషనర్ పోలీసు నిజా మాబాద్ బస్వారెడ్డి క్విజ్ ప్రిలిమినరి పరీక్ష పత్రం ఆవిష్క రించి, 25 మార్కులకు పరీక్షను క్విజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్తులు డ్రగ్స్ అనర్థాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, తన చుట్టు ఉన్న వారిని చైతన్యం చేయాలని, ఒక విద్యార్తి మరో ముగ్గురు విద్యార్థులతో ఈ విధంగా ఒక ఉద్యమంగా చేపట్టా లని పిలుపునిచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ విద్యార్తులతో నిర్వహించడం ఎంతో అవసరముందని ఎక్సైజ్ అధికారులను అభినందిం చారు. ఫైనల్ క్విజ్ దృశ్య, శ్రవణ మాధ్యమం ద్వారా క్విజ్ మాస్టర్ ధనుష్ రెడ్డి ఆరు రౌండ్లలో ఆసక్తికరంగా నిర్వహించారు. విద్యార్తులు నాలుగు గంటల సేపు ఉత్కంఠగా జరిగిన క్విజ్‌ను ఆస్వా దించారు. ఫైనల్ క్విజ్‌లో నిజామాబాద్ జిల్లా బన్సాల్ జూనియర్ కళాశాల 11వ తరగతి విద్యార్థులు బి. దినేష్ కుమార్, యన్. అభయ్ వివేక్ సిద్ధార్థలు 110 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. ముబారక్‌నగర్ విజయ్ పాఠ శాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఎ.తరుణ్, పి.శరణ్ తేజ్‌లు వంద మార్కులతో ద్వితీయ స్తానం సాధిం చారు. దర్పల్లికి చెందిన లిటిల్ హార్ట్స్ పాఠశాల 9వ తర గతి విద్యార్థులు ఆర్. వినయ్ కుమార్, బి.లోకేష్ 75 మార్కులతో తృతీయ బహుమతి గెలిచారు. వరుసగా 4వ, 5వ, 6వ స్థానాల్లో ఎస్‌పిఆర్ పాఠశాల కామారెడ్డి, అభ్యాస పాఠశాల నిజామాబాద్, నిర్మల్ హృదయ్ జూనియర్ కళా శాల నిజామాబాద్ విద్యార్థులు సాధించారు. గెలుపొందిన విద్యార్తులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ వి.సోమిరెడ్డి, ఎక్సైజ్ సూపరిం టెండెంట్లు మల్లారెడ్డి, హనుమంతరావు, ఎన్‌పోర్సుమెంటు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రబాన్ నాయక్, డాక్టర్ విశాల్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైకల్యాన్ని అధిగమించి
# విజయం సాధించాలి

**ప్రజాపక్షం/ నస్పూర్:** ఎందరో అంధ దివ్యాంగులు తమ వైకల్యాన్ని అధిగమించి తాము ఎంచున్న రంగాలలో విజయం సాధించారని, వారిని ఆదర్శంగా తీసుకొని జీవి తంలో ముందుకు సాగాలని జిల్లా అదనపు కలెక్టర్ సబా వత్ మోతిలాల్ అన్నారు. శనివారం లూయిస్ బ్రెయిలీ 216వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదా యంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి దుర్గా ప్రసాద్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్వీరు లతో కలిసి హాజరై అంధ దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ దివ్యాంగులు వైకల్యం ఉందని నిరాశ పడకుండా వైకల్యాన్ని ఎదురించి ఉన్నత స్థాయిలో నిలిచిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. లూయి బ్రెయిలీ అంధులకు అందించిన సేవలు చిరస్మరణీ యమని, లూయి బ్రెయిలీ అందించిన బ్రెయిలీ లిపి ద్వారా ఎంతో మంది అంధులు ఉన్నత స్థానాలలో నిలిచారని అన్నారు. వైకల్యం అనేది శరీరానికి మాత్రమేనని మన సుకు, ఆలోచనకు కాదని, పిల్లలు అందరు కష్టపడి చదువు కొని ఉన్నత స్థాయికి ఎదగాలని, ఎంచుకున్న లక్ష్యాన్ని అధిగమించి మరింత మందికి స్ఫూర్తిగా నిలువాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌ఓ ఫర్జానా బేగం, డిసిపిఓ ఆనంద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## హమాలీ కార్మికులు సమ్మెకు
# ఎఐటియుసి మద్దతు




ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి
కడారి రాములు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సిరిసిల్ల టెక్స్ టైల్ పార్క్ ఎంఎల్ఎస్ పాయింట్ సివిల్ సప్లయి హమాలీ కార్మికులు గత నాలుగు రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు ఏఐటియూసి మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడారు. 2సంవత్సరాలకొక సారి జరగాల్సిన వేతన ఒప్పందం ఇప్పటివరకు జరగలేదని పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 2024 నవంబర్ నాలుగవ తేదినా జరిగిన అగ్రిమెంట్‌కు జీవో విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2024 జనవరి 1 నుండి పెరిగిన వేత నాలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలోనే పెరిగిన వేతనాలు చెల్లించాలని ఎన్నోమార్లు విజ్ఞపనలు చేసినప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడం మూలంగా హామాలీలు నిరవధిక సమ్మెకు పోయినట్లు తెలిపారు. క్వింటాళుకు 40 రూ.లు డిమాండ్ చేసినా 29 రూ.లు ప్రకటించిన ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా అధ్య క్షులు అజ్జ వేణు, సివిల్ సప్లయి జిల్లా అధ్యక్షులు పుప్పాల రాజేష్, మల్లయ్య, కోమటి శివ లింగం, నక్క రాములు, బొల్లి దేవయ్య, రాగుల రాజయ్య, దుమాల రాజిరెడ్డి, నూనె వెంకటేశం, రాగుల భద్రయ్య, జక్కయ్య, వెంకటేష్, మహేష్, దుర్గయ్య, లింగయ్య తది తరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం కార్యదర్శిగా శంకర్ రాజు



ప్రజాపక్షం/ధర్మపురి:తెలంగాణ వడ్డెర యువజన సంఘం చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర కార్యదర్శిగా జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన ఒల్లెపు శంకర్ రాజు నియామకం అయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు నియామక పత్రాన్ని అందజేశారు. కుల ఐక్యత, వడ్డెరల అభివృద్ధి కోసం కృషి చేయాలని, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించాలని అధ్యక్షుడు అయిలమల్లు సూచించారు. తన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన శంకర్ రాజు అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంప్లెక్స్ పనులు వేగంగా పూర్తి చేయాలి



ప్రజాపక్షం/జైనూర్;వ్యవసాయ మార్కెట్ పరిధిలో చేపట్టిన కార్యాలయ, కాంప్లెక్స్, కమర్షియల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నిజామాబాద్ సర్కిల్ కార్యనిర్వాహక ఇంజనీర్ గణేశ్ అన్నారు. శనివారం జైనూర్ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్‌లో నిర్మిస్తున్న భవనాల నిర్మాణ పనులు పరిశీలించి మాట్లాడారు. మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కుద్మేత విశ్వనాథ్, కార్యదర్శి ఇర్ఫాన్ అహేమద్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ మధు, కాంట్రాక్టర్ అబ్బాస్‌లు ఉన్నారు.

## రాజన్నపేటలో ఫుడ్‌ఫెస్టివల్..



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:మండలంలోని రాజన్నపేట గ్రామంలో ఫుడ్‌ఫెస్టివల్ కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు.కార్యక్రమానికి అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్ ఎన్ మంజుల,తాజామాజి సర్పంచ్ ముక్కశంకర్ హాజరయ్యారు.అరవై మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకముల వంటకాలతో చేసిన పదార్థములు రుచిని చూశారు.అన్ని రంగాలలో రాణించాల ని కోరారు.చాల విషయాలు తెలుసుకుంటారా ని అన్నారు.ప్రధాన ఉపాధ్యాయులు శ్రీధర్ ,ఉ పాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,తల్లితండ్రులు సహకరించారని మీడియాతో ముక్క శంకర్ ప్రకటనలో తెలిపారు.

## బాల్కొండలో బాధితులకు అండగా ఉంటాం

### కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్



ప్రజాపక్షం/మోర్తాడ్:బాల్కొండలో అగ్ని ప్రమాదానికి గురైె సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో బాధితులను ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించారు. బాల్కొండ మండల కేంద్రంలోని నడిమిగల్లికి చెందిన పల్లికొండ చిన్న నర్సయ్య ఇల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ముత్యాల సునీల్ కుమార్ శనివారం ఆ ఇంటిని పరిశీలించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారి కుటుంబానికి రూ. పదివేల ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఇందిరమ్మ ఇల్లు కేటాయించి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని ముత్యాల సునీల్ కుమార్ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి సరఫరా కోసం ఫైట్

### కాలనీవాసిని గాయపరిచిన సివిల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగి

ప్రజాపక్షం /రామకృష్ణాపూర్ :రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్‌కె 4 గడ్డకు చెందిన రామగిరి శ్రీనివాస్ అనే వ్యక్తిని సింగరేణి సివిల్ డిపార్ట్‌మెంట్‌లో పంపు డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సంజీవ రెడ్డి గాయపరిచిన విషయం ఆలస్యంలో వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి సివిల్ డిపార్ట్‌మెంట్‌లో పంపు డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సంజీవ రెడ్డి సక్రమంగా నీటి సరఫరా చేయడకపోవడంతో కాలనీల్లో తాగు నీటికి సమస్య ఏర్పడుతుంది. ఇదే విషయమై సంజీవ రెడ్డిని కాలనీవాసులు ప్రశ్నించగా దురుసుగా సమాధానం ఇస్తూ ప్రశ్నించడానికి మీరెవ్వరు అంటూ భౌతిక దాడికి తెగబడి కాలనీకి చెందిన రామగిరి శ్రీనివాస్ చేతి వేళ్ళను కొరకడంతో తీవ్రంగా గాయపడ్డాడు. సింగరేణి సంస్థలో పంపు డ్రైవర్‌గా పని చేస్తున్న సంజీవ రెడ్డిని నీటి సరఫరా విషయంలో ప్రశ్నిస్తే దాడులు చేయడం సరికాదని, దాడి చేసి కాలనీకి చెందిన శ్రీనివాస్‌ను గాయపరిచిన సంజీవ రెడ్డిపై సింగరేణి ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు. సంజీవ రెడ్డిపై పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టకుండ కొంత మంది స్థానిక నాయకులు రాజీకుదిర్చే యత్నం చేస్తున్నారని, నాయకులు ఉద్యోగిపట్ల చూపుతున్న ఉదారత కాలనీవాసులపై ఎందుకు చూపడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైన సింగరేణి అధికారులు, స్థానిక నాయకులు సంజీవరెడ్డితీరుపైస్పందించిచర్యలుతీసుకోవాలని కోరారు.

## మా భూమి మాకు కావాలి

### గురువాపూర్ ఆదివాసీ గిరిజనులు



ప్రజాపక్షం/ కాసిపేట :దశాబ్ద కాలంగా 1920 నుంచి గురువాపూర్ లోని భూమిని తాము సాగు చేసుకుంటున్నామని, 1955 నుంచి 68 ఏళ్లుగా కాస్తులో ఉన్నామని, మా భూమిని 2016లో ఇనిగంటి సత్యనారాయణ అనే వ్యక్తి అక్రమంగా దొంగ పట్టా చేసుకొని వచ్చి భూమి తనదేనని ఆదివాసులైన తమపై దాడికి దిగుతున్నాడని కాసిపేట మండలంలోని ముత్యం పల్లి గ్రామపంచాయతీ గురువాపూర్ గ్రామ ఆదివాసి గిరిజనులు కుర్సింగ మోహన్, కుర్సింగ కేశవరావు లు పేర్కొన్నారు. శనివారం కాసిపేట మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాధిత రైతులు మాట్లాడుతూ గురువాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 74/1,74/2 లో గల భూములను ఇనిగంటి సత్యనారాయణ, వీర్ల సుధాకర్ అనే వ్యక్తులు వేరు వేరుగా అదే భూమిలో అక్రమంగా దొంగ పట్టాలు చేసుకొని రౌడీలను తీసుకువచ్చి దాడులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. దశాబ్దాల నుంచి కాసులో, సాగులో ఉన్న గిరిజనుల భూములను అక్రమంగా పట్టా చేసుకొని లాక్కోవాలని చూస్తున్నారని అన్నారు. వీరికి చేసిన పట్టాలు అన్ని దొంగవని, సంబంధిత అధికారులు విచారణ చేపట్టి పట్టాలు రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆత్రం మహాదు, ఆడే నగేష్, కుర్సింగ కేశవ రావు, కుర్సింగ మోహన్ పాల్గొన్నారు.

## వెంగలాపూర్‌లో ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు చేయాలి

### - మాజీ సర్పంచ్ బలభక్తుల కిషన్



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని వెంగలాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ సర్పంచ్ బలభక్తుల కిషన్ జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా డీసీఎం అధికారి మనోజ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామంలో 1980లో అప్పటి ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేసినప్పటి నుండి వెంగలాపూర్ సొసైటీ గానే ఉన్నది. అట్టి సొసైటీకి సభ్యులు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 448/ఊ లో ఏదు గుంటల నర భూమిని 1992లో కొనుగోలు చేసి సహకార సంఘం పేరుమీద రిజిస్ట్రేషన్ కూడా చేయడం జరిగింది. వెంగలాపూర్ కేంద్రంగా నందిపల్లి, రాపల్లి, ఇస్రాజ్ పల్లి, గంగాపూర్, యశ్వంత్ రావు పేట, మల్లన్న పేట, శంకర్రావు పేట, శ్రీరాములపల్లి, బి బి రాజుపల్లి గ్రామాలు 2005 సంవత్సరం దాకా వెంగలాపూర్ సొసైటీ గానే కొనసాగించారు. అలా కొనసాగిన సహకార సంఘాన్ని 2005లో నే గొల్లపల్లి సొసైటీలో విలీనం చేశారన్నారు. చుట్టూ ప్రక్కల గ్రామాల రైతులకు సేవలు మరింత దగ్గర చేయాలన్న ఉద్దేశంతో గ్రామ ప్రజల సౌకర్యార్థం అట్టి సొసైటీని తిరిగి వెంగలాపూర్ గ్రామంలోనే ఏర్పాటు చేయాలని కోరారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయురాలికి సావిత్రిబాయిపూలే అవార్డు



ప్రజాపక్షం/ధర్మపురి: విద్యా, సామాజిక విశేష సేవలందించినందుకు గుర్తుగా సావిత్రిబాయి పూలే పురస్కారం అవార్డును ధర్మపురికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయురాలు రాపర్తి విజయలక్ష్మి అందుకున్నారు. సావిత్రీ భాయి పూలే అవార్డు ప్రధానోత్సవంలో భాగంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బిసి వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు, పూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మణి మంజరి వారి సమక్షంలో ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సావిత్రిబాయి పూలే అవార్డు అందుకున్న విజయలక్ష్మి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## అటవీ జంతువులకు హనీ చేయొద్దు

### ఎఫ్ఆర్ఓ ఇక్బాల్ హుస్సేన్



ప్రజాపక్షం/సిర్పూర్ టి :అటవీ జంతువులకు హనీ కలిగించవద్దని, వన్య ప్రాణుల సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సిర్పూర్ టి ఎఫ్ఆర్ఓ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలోని చీలపల్లి గ్రామానికి చెందిన గోనె శ్రీనివాస్ ఆవు అటవీ ప్రాంతంలో మేతకు వెళ్ళి పెద్దపులి దాడిలో మరణించిందని సమాచారం అందడంతో ఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు. అనంతరం పశు యజమానికి తక్షణ సహాయం కింద ఐదు వేల రూపాయలను అందజేశారు. అనంతరం ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ అడవి జంతువుల దాడిలో పశువులు చనిపోతే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాలని, వన్యప్రాణులకు ఎలాంటి హనీ తలపెట్టవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు, బీట్ ఆఫీసర్లు సంతోష్, అరుణ్ రెడ్డి, అరవింద్ పాల్గొన్నారు.

## ఐఐపిటిలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

ప్రజాపక్షం/మంచిర్యాల:మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు నేషనల్ స్టాండర్డ్ ఎక్జామినేషన్ (ఎన్ఎస్ఇ) వారు నిర్వహించిన పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 4గురు విద్యార్థులు ఎంపిక కాగా మంచిర్యాల జిల్లాకు చెందిన విద్యార్థులు ఇద్దరు ఉండటం ఆనందంగా ఉందని పాఠశాల ప్రిన్సిపల్ జోబిన్, ఐపిఎల్ ఇంచార్జ్ రామసుబ్బారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జోబిన్ మాట్లాడుతూ ఎంపికైన వారిలో మంచిర్యాల శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు మామిడి మన్విత్, తోట ఆరోషిణిలు ఉన్నారని తెలిపారు. ఐపిటి పరీక్షను ఎన్ఎస్ఇ వారు గత సంవత్సరం నవంబర్‌లో నిర్వహించి డిసెంబర్ 25, 2024లో ఫలితాలు విడుదల చేయడం జరిగిందని, ఈ ఫలితాల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులు పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజిఎం అరవింద రెడ్డి, ఐపిఎల్ కో ఆర్డినేటర్ వాసు, రామయ్య, కో ఆర్డినేటర్ నాగరాజు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు..

## తప్పు చేసి తప్పించుకోలేరు

### *సిఐ వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/చందుర్తి :అధికారం చేతిలో ఉందని అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన చందుర్తి గత ఎంఆర్ఓ నరేష్‌ని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్లు చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.సిఐ కథనం ప్రకారం మండలం లోని మల్యాల గ్రామానికి చెందిన సంటి లస్మవ్వ గ్రామ శివారులోని సర్వే నం . 322/4/1 లో ఎకరం స్థలంలో గత 40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటుంది.ఈ క్రమంలో ధరణి పోర్టల్ నందు కేవలం 06 గుంటల స్థలం మాత్రమే చూపించడంతో, తహసిల్దార్ నరేష్ 201819 లో 34 గుంటల స్థలాన్ని గొంటి రాజనర్సు అనే వ్యక్తి పేరున అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని లస్మవ్వ కూతురు ప్రమీల 27 నవంబర్ 2024 న ఫిర్యాదు చేయగా మూడు కేసుల్లోనిందితుడిగాఉండిపస్పెన్షన్‌లోగతఎంఆర్ ఒనరేష్‌ని రిమాండ్‌కి పంపడం జరిగిందన్నారు. సిఐ ఆధనలకు విరుద్ధంగా అక్రమ పట్టాలు చేసిన మరో ఇద్దరు రిటైర్డ్ తహసిల్దార్‌లపై రెండు కేసులు నమోదయ్యాయన్నారు.ఈ సంద ర్భంగా తప్పు చేసినవారు ఎంతటి వారైనా చట్టం నుండి తప్పించు కోలేరని అన్నారు.

## సైనిక్ పాఠశాల విద్యార్థికి బాక్సింగ్ పోటీలో కాంస్య పథకం

ప్రజాపక్షం/చొప్పదండి:హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించిన సిఎం కప్ బాక్సింగ్ పోటీలలో 46 48 కిలో గ్రామ్స్ విభాగంలో చొప్ప దండి మండల కేంద్ర ంలో ని రుక్మాపూర్ తెలం గాణ సాం ఘిక సంక్షేమ గు రుకుల సైనిక్ పాఠ శాలకు చెందిన కె.నరేష్ కాంస్య పతకం గెలుచుకున్నట్లు బాక్సింగ్ కోచ్ శ్రీకాంత్ తెలిపారు. కాగా విద్యార్థిని, బాక్సింగ్ కోచ్ శ్రీకాంత్‌ని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కెసి రావు, ప్రిన్సిపాల్ జి.కాళహస్తి, శ్రీనివాస్, ప్రమోద్ రాజు, సిబ్బంది అభినందించారు.

## ఉపాధ్యాయుల హక్కుల కోసం ఏర్పడిన మొదటి సంఘం

* టీఆర్‌టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన డిఇఒ జగన్ మోహన్.



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ టిఆర్‌టిఎఫ్ 2025 నూతన క్యాలెండర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్‌టిఎఫ్ ఉపాధ్యాయ సంఘం స్వాతంత్ర్యానికి పూర్వ ఆవిర్భవించి, నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయుల హక్కుల కోసం విద్యారంగ సమస్యలను పరిష్కరించడం కోసం ఏర్పడిన మొదటి సంఘం అన్నారు. ఈ విద్యాసంవత్సరంలో ఉపాధ్యాయులందరూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సిలబస్‌ను త్వరగా పూర్తి చేసి రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేసి జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి అసాని అనిల్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు కోల వినయ్, పోతుగంటి రమేష్, మహేశుని లక్ష్మినారాయణ, బూట్లశ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్లు, గుగులోతు రమేష్ నాయక్, మామిడాల రమేష్, టిఆర్‌టిఎఫ్ నాయకులు గోలి రాధాకిషన్, ఇప్పకాయల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని శ్రీ లక్ష్మి నృసింహ స్వామి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. సంస్థ సేవా కార్యక్రమంలో భాగంగా జనవరి నెలకు గాను ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మంగళ గ్రామానికి చెందిన గొల్లపల్లి మంజుల కుటుంబానికి సుమారు 2000రూ.ల విలువ గల 25 రకాల సరుకులతో కూడిన నిత్యవసర కిరాణ సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు రంగ హరినాథ్, రంగు లక్ష్మి నరహరి, పప్పుల శ్రీనివాస్, స్థంభం కాడి జగదీశ్వర్, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## వరుసగా ఉన్న మూడు దుకాణాల్లో చోరీలు...

**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గర్తు తెలియని వ్యక్తులు జాతీయ రహదారిపై గల వరుస మూడు దుకాణాలు ఓం దుర్గా ఆటో మొబైల్స్, రాఒదేవ్ ప్లైవుడ్స్ , కిడ్స్ మాల్ దుకాణాల షెటర్ల లను పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఇద్దరు వ్యక్తులు ముఖానికి ముసుగులు వేసుకుని చోరీకి పాల్పడినట్లు దగ్గరలో గల సిసి కెమెరా పుటేజ్ రికార్డులో గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కోరుట్ల పోలీసులు సిసి టీవి పుటేజ్ పరిశీలించి విచారణ చేపట్టారు.

## అవినీతి బాగోతాలు బట్టబయలు అవుతుంటే మతిభ్రమించి మాట్లాడుతున్నావ్..

* తప్పు చేయకుంటే విచారణను ఎదుర్కోవాలి. ఎదురుదాడి కాదు.
* కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి.



**ప్రజాపక్షం/ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:**అవినీతి బాగోతాలు బట్టబయలు అవుతుంటే మతిభ్రమించి కేటిఆర్ మాట్లాడుతున్నాడని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. తప్పు చేయకుంటే విచారణను ఎదుర్కోవాలి కానీ ఎదురుదాడి చేయొద్దని విమర్శించారు. నేను ఓడిపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, మీ నాయనలాగా ఫాం హౌజ్‌లో పడుకోలేదని ఘాటుగా విమర్శించారు. సామాన్య మహిళా చనిపోతే పరామర్శించేది పోయి సెలబ్రీటిలను వెనుకేసుకొస్తున్న వైనం నీది అని అన్నారు. ప్రజల సమస్యలపై ఎంత ప్రేమ ఉందో దీనిని చూస్తే అర్థం అవుతుందన్నారు. మీలాగా వెయ్యికోట్ల డబ్బులను ఖాతాలలో పెట్టుకోలేదన్నారు. అధికారం కోల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్నావని అన్నారు. గెలిస్తే వారానికి నాలుగు రోజులు ఇక్కడే ఉంటానని చెప్పావని, మరి ఎందుకు ఉండడం లేదని ప్రశ్నించాడు. నేను ఓడిపోయినా వారానికి ప్రజలకు నాలుగు రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కామిని వనిత, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, నేరేళ్ల శ్రీకాంత్ గౌడ్, భీమవరం శ్రీనివాస్, కటకం రాజు, దుబాల వెంకటేషం, రాము, భాను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం

చొప్పదండి పట్టణాభివృద్ధికి నిధులు విడుదల పట్ల హర్షం



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి పట్టణ అభివృద్ధికి రూ.56.50 లక్షల నిధులు మంజూరు చేసినందుకు గాను పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు ఆద్వర్యంలో మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ కొట్టె అశోక్, నాయకులు ముద్దం తిరుపతి గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, వొల్లాల కృష్ణహరి, దూస కైలాసపతి, మావురపు రాములు, మునిగాల సుధాకర్, తోడేటి డేవిడ్, నేరుమట్ల మల్లేశం, చిల్ల ఐలయ్య, నూనె చందు, ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, జాడి రాజు, పెద్ది శ్రీనివాస్, యామ తిరుపతి, మచ్చ రమేష్, గుంటి స్వరూప, పాలూరి ప్రసాద్, కొట్టె చంద్రయ్య, కనుమల్ల రాజశేఖర్, జహంగీర్, కల్యాణపు శ్రీనివాస్, రజాక్, ఎస్‌కె మస్తాన్, గంగాధర్, గంగారాం, సోమిడి శ్రీనివాస్, విద్యాసాగర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా లోని గొల్లపల్లి మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈ ఎల్ టి ఏ ) ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్,ఎలాక్యూషన్ పోటీలు నిర్వహించిన్నట్లు ప్రిన్స్ పల్ సుంకరి రవి తెలిపారు.ఈ కార్యక్రమనికి ముఖ అతిథిగా మండల విద్యాధికారి జమున దేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు మండల స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి,జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారని అన్నారు.ఒలంపియాడ్ విభాగంలో పి.కావ్య, జే.విశ్వక్ సేన, ఎలక్యూషన్ విభాగంలో,బి.ఆశిష్, ఎండి జోహార జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థుల పట్ల ప్రత్యేక చొరవ చూపి విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించడం వలన విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందుతూ చదువులో ఆట పాటల్లో జిల్లా రాష్ట్ర స్థాయికి వెళుతున్నారని ఆయన అన్నారు.జిల్లా స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులను మండల విద్యాధికారి జమున దేవి,ప్రిన్సిపల్ సుంకరి రవి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ తిరుపతి,ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాగంపేట పదవతరగతి విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్

**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి మండల పరిధిలోని రాగంపేట గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల పదవ తరగతి విధ్యార్థులకు నలుమాచు లింగయ్య, స్మారక మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభ కనబరిచి ఫస్ట్ ప్లేస్‌లో వచ్చిన జి.నవీన్‌కు వెయ్యి రూపాయలు, సెకండ్ ప్లేస్‌లో ఎస్.మనీషాకు రూ.600, థర్డ్‌ప్లేస్‌లో ఇ.మనోజ్‌కుమార్‌కు రూ.600, ఫోర్త్ ప్లేస్‌లో ఒ.పల్లవికి రూ.500లు అందజేశారు. వంద శాతం అటెండెన్స్ ఉన్న పిల్లలకు కొటేషన్స్ పుస్తకాలు, తరగతి విధ్యార్థులందరికీ మ్యాథ్స్ ఫార్ములా బుక్స్ అందజేశారు. ఈ సంధర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు ఎన్.హరిప్రసాద్, ఎన్.సుదర్శనం విధ్యార్థులకు పదవ తరగతిలో 10 జిపిఏ వచ్చేటట్టుగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్‌ఎం డి.గంగేశం, ఉపాధ్యాయులు, ట్రస్ట్ నిర్వాహకులు ఎన్.రాజేశం, కె.రామ్మోహన్, బి.గణేష్, పి.వెంకన్న, ఎ.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

## పశువుల అక్రమ రవాణా కేసులో ఐదుగురు బైండోవర్

**ప్రజాపక్షం / సిర్పూర్ టి:**పశువుల అక్రమ రవాణా కేసులో మండలానికి చెందిన అక్కెనపల్లిరాజేందర్, గడ్డం.సతీష్, ఎర్ర సారయ్య, మహమ్మద్ ఆఫ్జాల్, తాండ్ర భాస్కర్ లను స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఆర్ శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కమలాకర్ వివరాలు వెల్లడించారు. పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న నింధితులను స్థానిక తహసీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని, ప్రభుత్వ వ్యతిరేక, చట్ట వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడిన, నిషేదిత వస్తువులు రవాణా, విక్రయం, వినియోగం, నిల్వ చేసిన సహించేది లేదని అన్నారు.

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/చందుర్తి:** సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ , ఎంఎల్ఏఆది శ్రీనివాస్ శనివారం స్థానిక రైతు వేదికలో చెక్కులు పంపిణీ చేశారు.53 మంది లబ్ధిదారులకు 53లక్షల 6వేల విలువ గల కళ్యాణ లక్ష్మి ,షాది ముభారక్ చెక్కులు,16 లక్షల78 వేల విలువ గల 52 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. అభివృద్ధి , సంక్షేమానికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:**సిరిసిల్ల పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పల్లె రాజిరెడ్డి ఆధ్వర్యంలో 8,9వ తరగతి విద్యార్థులు బాబు జగ్జీవన్ రామ్ అగ్రికల్చర్ యూనివర్సిటిలో ఉన్న వివిధ రకాల వ్యవసాయ పరిశోధనలను అక్కడ ఉన్న ప్రొఫెసర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంలో గల లేటెస్ట్ టెక్నాలజీ నూతన పరిశోధనలు నూతన వంగడాలను విద్యార్థులు పరిశీలించారు. కాలేజి ప్రిన్సిపాల్ జి. శ్రీదేవి ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు వివరించారు. ఫీల్డ్ ట్రిప్ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రాక్టికల్స్ నాలెడ్జ్ పెంపొందుతుందని శ్రీ కృష్ణవేని టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజు రెడ్డి తెలిపారు. పాఠశాల అకాడెమిక్ ఇంచార్జీ షాహిద్, వెంకన్న, నవీన్, రాజు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక పరిధిలోని పలు ప్రాంతాల్లో చేపడుతున్న పారిశుధ్యం, అభివృద్ధి పనులను నగర పాలక కమిషనర్, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) జె.అరుణశ్రీ శనివారం పరిశీలించారు. మల్కాపూర్‌లోని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ భవనాన్ని సందర్శించారు. 2వ డివిజన్ ఇందిరమ్మకాలనీ సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల సర్వే పనులను తనిఖీ చేశారు. రెండు రోజుల్లో సర్వే పూర్తి చేయాలన్నారు. లక్ష్మీ నగర్, కళ్యానగర్‌లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. ఎస్‌ఈ శివానంద్, అసిస్టెంటు కమీషనర్ రాయలింగు,ఇఇరామన్‌లు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే త్వరగా పూర్తిచేయాలి

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల పరిషత్ కార్యాలయంలో మండల, గ్రామాల ప్రత్యేక అధికారులతో తహసీల్దారు తూము రవీందర్ పటేల్, ఎమ్పీడీవో ఎం.ఎ.అలీంలు శనివారం సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా సర్వే పనులు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఉపాధిహామీ పనులు, పారిశుధ్యం, నర్సరీలు, డంపింగ్‌యార్డులు, చెత్త సేకరణ నిర్వహణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు.

## రూ.21 లక్షల విలువైన రాగి వైర్లు అపహరణ

**ప్రజాపక్షం/చొప్పదండి:**కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామ శివారులోని మెగా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీలో రూ.21,54,000 విలువైన సింగిల్ కోర్ రాగి వైర్లు, రాగి బస్ బార్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. సంబంధిత ఎలక్ట్రో మెకానికల్ మేనేజర్ నేనావత్ గోపాల్ ఫిర్యాదు మేరకు చొప్పదండి పోలీస్ స్టేషన్ ఎస్ఐ గొల్లపల్లి అనూష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## టిజిఎల్ఎ 711 క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కరీంనగర్:**తెలంగాణ గవర్న మెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్‌ను జిల్లా ఇంటర్ విద్యాధికారి జి.జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రాచార్యుల సంఘం సంయుక్త కార్యదర్శి వి.ఆంజనేయ రావు, జిల్లా ప్రాచార్యుల అధ్యక్షుడు టి.మహేందర్ కుమార్ ,టిజిజేఎల్ఏ అధ్య క్షుడు శశిధర్‌లతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శేఖర్, రాష్ట్ర ఒకేషనల్ కార్యదర్శి సిహెచ్.విశ్వనాథ రెడ్డి, రాష్ట్రవర్గ సభ్యుడు టి.రమేష్, కె.సురేష్, డి.మహేష్, సహాధ్య క్షుడు జి.రాజమహేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసి డెంట్ మహేశ్వర్, మల్లారెడ్డి, ట్రెజరర్ శ్రీకృష్ణ, ప్రసాద్‌రాజు, వైస్ ప్రెసిడెంట్స్ గోవ ర్ధన్ రెడ్డి, సంపత్ కుమార్, రాంకిషన్, అడ్వై జరీ సెక్రటరీ రవికుమార్, జాయింట్ సెక్రట రీలు రాజేశ్వర్, సంపత్, యం.శ్రీనివాస్, రాహుల్, ఆర్గనైజింగ సెక్రటరీలు యంజిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి జి.మమత, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యులు ఉమా మహే శ్వరి, నహేదా బేగం, లక్ష్మి లున్నారు.

## బాడీ ఫ్రీజర్లకు మరమ్మతులు పూర్తి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక కార్యాలయంలో పాడై మూలన పడిన మృతదేహాలను ఉంచే బాడీ ఫ్రీజర్లకు అధికారులు ఎట్టకేలకూ మరమ్మతులు పూర్తి చేశారు. ఈ ఫ్రీజర్లను అందుబాటులోకి తీసు కవచ్చామని రామగుండం నగర కమిషనర్, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) జె.అరు ణశ్రీ తెలిపారు. బాడీ ఫ్రీజర్లు కావాల్సిన వారు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, చిరునామా తదితర వివరాలు సమర్పించి ఉచితంగా పొందవచ్చన్నారు. ఈ సేవలు పొందడానికి ఫోన్ నం.9603666444, టోల్‌ఫ్రీ నం.18004257062ల ద్వారా సంప్రదిం చాలని కోరారు.

## సమాజంలో మీడియా పాత్ర కీలకం



**ప్రజాపక్షం/జన్నారం:**సమాజంలో మీడి యా పాత్ర కీలకమని జన్నారం మండల తహసీల్దార్ రాజమనోహార్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం లోని తహసీ ల్దార్ కార్యాలయంలో ప్రజాపక్షం దినపత్రిక 2025 క్యాలెండర్ ను తహసీల్దార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపక్షం పత్రికలో వస్తున్న వార్త కథనాలు ప్రజల సమస్యలను వెలికి తీస్తున్నాయని, అలాంటి వార్తలతో సమస్యల పరిష్కారం సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తాహసిల్దార్ రామ్మోహన్, పాత్రికేయులు పర్ల శంకర్, యశోద భాస్కర్ పాల్గొన్నారు.

# మంకు శ్రీనివాస్‌రెడ్డి అకాల మరణం



దిగ్భ్రాంతి చెందిన బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్

**ప్రజాపక్షం/చిగురుమామిడి:**తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుడు, బిఆర్ఎస్ చిగురు మామిడి మండల ప్రధాన కార్యదర్శి యువ నాయకుడు మంకు శ్రీనివాస్ రెడ్డి అకాల మరణం చెందారు. ఈ మేరకు శనివారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ మంకు శ్రీనివాస్ రెడ్డి మృతదేహంపై గులాబీ కండువాను కప్పి ఘన నివాళులర్పించారు. మర ణానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. నిండు దుఃఖంతో ఉన్న బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు బాష్పాంజలి ఘటించారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంకు శ్రీనివాస్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవం తుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలన్నారు. పార్టీ ఆవి ర్భావం నుంచి నేటి వరకు ఒక క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా పార్టీ అభివృద్ధి కొరకు కష్టపడి పనిచేశారని కొనియాడారు. మంకు శ్రీనివాస్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులున్నారు.

**నివాళులర్పించిన రెడ్డి సంఘం నాయకులు**

మంకు శ్రీనివాస్ రెడ్డి శనివారం అకాల మరణం చెంద డంతో విషయం తెలుసుకున్న రెడ్డి సంఘం నాయకులు ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి అంతిమయాత్రలో రెడ్డి జేఏసి జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, బేతిరెడ్డి రాజిరెడ్డి, రెడ్డి సంఘం జేఏసీ మండల అధ్యక్షుడు కలువల రాజేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణా రెడ్డి, కరివేద మహేందర్ రెడ్డి, చాడ శ్రీధర్ రెడ్డి, కూతురు రవీందర్‌రెడ్డి, తాటికొండ సందీప్ రెడ్డి, కలువల సంపత్ రెడ్డి, అజేందర్ రెడ్డి, కిష్టారెడ్డి, అవినాష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, సర్వేందర్ రెడ్డి తదితరులున్నారు.

## సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/కాగజ్ నగర్:**జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్ర తిభా పాటవా పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ అభినందనీయం అని బిజెపి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. శ నివారం సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పోటీల్లో గెలుపొంది న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కాగజ్ న గర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్) లో తెలంగాణ సా ంఘిక శాస్త్ర ఉపాధ్యా యుల ఫోరం (టిఎస్ఎస్‌టిఎఫ్) కొ మరం భీం ఆసిఫా బాద్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జి ల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ మండలాల విద్యార్థులకు కొత్తపల్లి వెంకటలక్ష్మి చం ద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్‌డాక్టర్ కొత్తపల్లి అనిత దంపతులు భోజన వసతి కల్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్‌ని టిఎస్ఎస్‌టి ఎఫ్ ఉపాధ్యాయ ఫోరం సంఘ ఉపాధ్యయులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ వాసాల ప్రభా కర్, సాంఘిక శాస్త్ర ఫోర ం జిల్లా అధ్యక్షులు రవిశం కర్,ప్రధాన కార్యదర్శి,డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,వి విధ మండలాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట



**ప్రజాపక్షం/గోదావరిఖని :** సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, మోసగాళ్ల బారినపడి సంపాదించిన, దాచుకున్న సొమ్ము కోల్పోవద్దని గోదావరిఖని ఒకటో పట్టణ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. శనివారం గోదావరి ఖని లక్ష్మీనగర్‌లోని బులియన్ మార్కెట్ ప్రదేశంలో వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అవకా శంగా తీసుకొని కొందరు సైబర్ నేరగాళ్లు అమాయకులను మోసం చేస్తున్నారన్నారు. దొంగ బంగారం విక్రయిస్తున్నా రని ఫేక్ ఫోన్ కాల్ చేసి బెదిరింపులకు పాల్పడే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. 91తో ప్రారంభమయ్యే సెల్ నంబర్లు తప్ప అబ్రాడ్ నెంబర్లకు స్పందించవద్దన్నారు. అఫర్లు, లాటరీల పేరుతో ఆశ చూపే లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. తెలియని నంబర్లు, మెసెజ్‌లకు స్పందించ వద్దన్నారు. అనుమానం ఉన్న నంబర్లు, వ్యక్తుల సమాచా రాన్ని పోలీసులకు అందించాలని వ్యాపారులను సీఐ కోరారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/గంగాధర:**అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్ర కారం గంగా ధర మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన వేముల బాలమల్లు (43) గత కొంత కాలంగా అప్పుల బాధతో తీసుకున్న అప్పులు ఎలా చెల్లించాలో తెలియక జీవితంపై విరక్తితో ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు వైద్యం కో సం వరంగల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుని బా ర్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు.

## నిజాలు నిర్భయంగా రాయడంలో ప్రజాపక్షం భేష్

చెన్నూర్ ఎంఎల్‌ఏ గడ్డం వివేక్

**ప్రజాపక్షం/చెన్నూరు టౌన్ :**అనునిత్యం ప్రజల పక్షాన నిలిచి నిజాలను నిర్భయంగా రాయడంలో ప్రజాపక్షం దినపత్రిక భేష్ అని చెన్నూరు ఎంఎల్‌ఏ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం రోజున చెన్నూరు ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయంలో ప్రజాపక్షం దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనం తరం ఎంఎల్‌ఏ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో ప్రజాపక్షం తీరు మిగతా పత్రికల కంటే భిన్నంగా ఉంటుందని అన్నారు. చెన్నూరు పట్టణ కేంద్రంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన స్థలాన్ని కాపాడి, జర్నలిస్టులకే దక్కేలా కృషి చేస్తానని ఎంఎల్‌ఏ వివేక్ హామీ ఇచ్చారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర కీలకం

**ప్రజాపక్షం /సిర్పూర్ టి:**ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికలు, పాత్రికేయులు నిర్వహిస్తున్న పాత్ర అభినందనీయమని సిర్పూర్ టి ఎస్ఐ కమలాకర్ అన్నారు. శనివారం ప్రజాపక్షం దిన పత్రిక ప్రచురించిన 2025 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రజాపక్షం విలేకరి ఎర్ర రాజశేఖర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయడంలో ముందుంటుందని కొనియా డారు. ఈ కార్యక్రమంలో మండల విలేకరులు శ్రీకాంత్, సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర కీలకం

ఎస్ఐ ఉదయ్ కిరణ్

**ప్రజాపక్షం/దండేపల్లి:**ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికలు, పాత్రికేయులు నిర్వహిస్తున్న పాత్ర అభినందనీయమని దండే పల్లి ఎస్ఐ ఉదయ్ కిరణ్ అన్నారు. ప్రజాపక్షం రిపోర్టర్ అల్లంల కుమారస్వామి యాదవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండి రవి గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రోజున మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఉదయ్ కిరణ్ చేతుల మీదుగా ప్రజాపక్షం దిన పత్రిక 2025 ఆంగ్ల నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పత్రికలు ప్రజ లకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నాయని, మండ లంలో నెలకొన్న సమస్యల్ని, ముఖ్య సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ చైతన్యవంతం చేయడంలో ప్రజా పక్షం దినపత్రిక ముందుందని, ప్రజా సమస్యల్ని వెలికితీస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారంనకు కృషి చేస్తుం దని అన్నారు.

## వాహనాల వేగానికి స్పీడ్ గన్స్‌తో కళ్లెం!



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ, రాష్ట్ర రహదారులపై నిర్ణీత వేగానికి మించి వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకుంటున్నామని రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కమీషన రేట్ పరిధిలో 3 స్పీడ్ గన్ కెమెరాలు ఏర్పాటు చేసి 2024 సంవ త్సరంలో స్పీడ్ గన్‌తో 7,047 కేసులు నమోదు చేసి రూ.72,77,445లు జరిమానా విధించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకుగాను కమీషనరేట్ పరిధిలో మొత్తం 53 ప్రాంతాలను బ్లాక్‌స్పాట్లుగా గుర్తించామన్నారు. ఈ ప్రదేశాల్లో ప్రత్యేక సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రహదా రులపై నిరంతరం నిఘా పెడ్తున్నామని దీనిని గుర్తించి వాహన దారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిస్తూ తమ గమ్య స్థానాలకు క్షేమంగా చేరుకోవాలని సిపి సూచించారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి : మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ముథోల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికై చిత్తశుద్ధితో పని చేస్తోందని మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ స్పష్టం చేశారు.మండల కేంద్రమైన ముథోల్ లో శనివారం మహాలక్ష్మి ఆలయం నుండి గాంధీ చౌక్ వరకు చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మొక్కుబడిగా కొందరు నాయకులు ఎవరికీ వారే అభివృద్ధిపై మాటలకే పరిమితమవుతున్నరని ఆరోపించారు.గత 10 సంవత్సర కాలంలో బిఆర్ఎస్ ముథోల్ ను పట్టించుకోలేదని ఎద్దేవచేశారు.తాను ఎమ్మెల్యే గా ఉన్న కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని తెలిపారు.జిల్లా ఇంచార్జ్ మంత్రి సైతం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతూ నిధులను మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు.ఎన్నో సంవత్సరాలుగా గుంతలతో ఉన్న రోడ్డును ఏ నాయకులు పట్టించుకోలేదని వాపోయారు.కాంగ్రెస్ హయాంలోనే 80 లక్షల రూపాయలు మంజూరు చేసి రెండు విడతలుగా జ్యోతిభాపూలే చౌక్ నుండి గాంధీ చౌక్ వరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని వెల్లడించారు.కొందరు నాయకులకు నియోజకవర్గం లోని ప్రాంతాలపై ఏ మాత్రం అవగాహన లేదన్నారు.రాబోయే రోజుల్లో ప్రభుత్వ సహకారంతో మరింత అభివృద్ధికి తాము కృతనిశ్చయంతో ఉన్నామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై భారం మోపకుండా ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తోందని తెలిపారు.ప్రజలను తప్పుదోవ పట్టించడానికి మాట్లాడుతున్న నాయకులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల గంగారెడ్డి,నాయకులు ఇజాబోద్దీన్,దుడ్డు ప్రసాద్,గోవింద్ పటేల్,రావుల శ్రీనివాస్,దిగంబర్,ఖలీద్ పటేల్,అజిజ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘం పరామర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/అదిలాబాద్ నిర్మల్:** అదిలాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ లో గత మూడు రోజుల క్రితం బీకేఎంయు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అయిన మరదలు కడదారపు సునీత అనారోగ్యంతో మృతి చెందిన వారి భర్త ప్రవీణ్ పిల్లలు నందిని పెద్ద కూతురు పల్లవి నితిన్ తల్లిని కోల్పోయి అనాధలుగా అయ్యే పరిస్థితి ఉన్నందున వారి దగ్గరికి వెళ్లి సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి డిహెచ్చిఎస్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కామ్ లే రామదాస్ బి.కే ఎం యు జిల్లా అధ్యక్షుడు ఖండాలు గణేష్ పరామర్శించి వారి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని పిల్లల్ని అనాధలు కాకుండా హాస్టల్లో చేర్పించాలని ఎలాంటి ఇల్లు లేకుండా నిరుపేదలకు ఉన్న పరిస్థితిని గమనించి మా వంతు మేం కృషి చేసిన ప్రభుత్వం సాయం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అధికారం డిమాండ్ చేశారు.

# కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** నూతన సంవత్సరం సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ జిల్లాలోని పలువురు అధికారులకు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన అధికారులకు వాళ్ల కార్యాలయంలో పార్టీ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడం జరిగిందని అన్నారు.జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ,సేవలను గుర్తు చేసుకోవడం జరిగిందని అన్నారు.ఇలాగే జిల్లా అభివృద్ధి కొరకు కృషి చేయాలని కోరడం జరిగింది.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన తమ దృష్టికి తీసుకుని వచ్చినామని గుర్తు చేశారు.రానున్నకాలంలో మరింత ప్రజల సమస్యలపై పోరాటాల నిర్వహిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు సాయి మహమ్మద్ సాదిక్ జహెద్ ఇలియాస్ జహీర్ హైమద్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం



**ప్రజాపక్షం/జైనూర్ :** సైబన్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం అని, మన తప్పిదాల వల్లే సైబర్ నేరాలకు అకాశం ఉంటుందని అని జైనూర్ సిఐ రమేష్ అన్నారు. శనివారం జైనూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జైనూర్ ఎస్ఐ సాగర్, పోలీస్ కళ బృందం తో కలిసి విద్యార్థులకు, మహిళలకు రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జైనూర్ సిఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితే ఫలితం తప్పకుండా ఉంటుందని, అవసరం మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలని, ఖాళీ సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, కళా బృందం సభ్యులు రామచందర్, రోహిత్, చంద్రశేఖర్, రజిత సంఘవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి తనిఖీ..

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని వాగ్దారి గ్రామ అంగన్వాడి పాఠశాలను శనివారం ఎంపీడీవో రాజువీర్,తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అంగన్వాడి రిజిస్టర్లు సరుకులను తనిఖీ చేసి వంటగదిని శుభ్రంగా ఉంచి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.ఆయనతో పాటు పంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్,అంగన్వాడి టీచర్ కవిత తదితరులు ఉన్నారు.

# సిఎం కప్ విజేతలకు అభినందనల వెల్లువ..

**ప్రజాపక్షం/నేరడిగొండ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులు,యువకులకు ప్రవేశపెట్టిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో బుగ్గారం గురుకుల పాఠశాల విద్యార్థులు తమ సత్తాను చాటి మండల జిల్లా కే గర్వకారణంగా నిలిచారని అధికారులు,నాయకులు తదితరులు విద్యార్థులను అభినందించారు.అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# రహదారుల భద్రతా మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** రహదారుల భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాదు నుంచి రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్,రవాణా శాఖ అధికారులతో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లు ఎస్పీలు రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పోన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,రహదారుల భద్రత మాసోత్సవాల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు,రవాణా శాఖ అధికారలతో వీడియో కాన్సిరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,రహదారుల భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ మాసోత్సవాల్లో భాగంగా ప్రజలందరికీ రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు.రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థి దశ నుంచే అవగాహణ కలిగి ఉండేలా పాఠశాలల్లో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు,వ్యాసరచన,ఉపన్యాస పోటీలు నిర్వహించాలన్నారు.ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంబవించే ప్రదేశాలను గుర్తించి,తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు.గ్రామాల్లో విద్యార్థులచే అవగాహణ ర్యాలీలు చేపట్టాలని తెలిపారు.అనుకోని విధంగా ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం నివారించేందుకై ఆసుపత్రులకు,అంబులెన్సులకు మద్య ప్రత్యేక లింకేజీని ఏర్పాటు చేయాలని తెలిపారు.మాసోత్సవాలకే పరిమితం కాకుండా,నిరంతరం ఈ కార్యక్రమాలను కొనసాగించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫిరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,జిల్లాలో రహదారి భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆయా ప్రదేశాలలో హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతీ ఒక్క వాహన దారునికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు.తరుచూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రతీ ద్విచక్ర వాహనదారుడు హెల్మెల్ తప్పనిసరిగా ధరించేలా అవగహన కల్పించాలన్నారు.ప్రతీ వాహనానికి వాహన భీమా కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జానకి షర్మిళ,అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్ లు,అదనపు ఎస్పీ ఉపేంద్రా రెడ్డి,ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్,బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహేందర్,డీఈఓ పి.రామారావు,డిఎంహెచ్ఓ రాజేంధర్,నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి,అధికారులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల ఏర్పాట్ల పనులను పరిశీలించిన పోచారం

**ప్రజాపక్షం/బాన్సువాడ:** బాన్సువాడ పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎక్సైజ్ కార్యాలయంతో పాటు, అమృత్ 2.0 పథకంలో భాగంగా మంచినీటి సరఫరా శంకుస్థాపన ఏర్పాట్ల పనులను రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విచ్చేయుచున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్, ఎక్సైజ్ సిఐ యాదగిరిరెడ్డి, ఎస్ఐ తేజస్విని, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, నాయకులు ఎజాస్, నార్ల రవీందర్ గుప్తా, నరసన్న చారి, పాల్గొన్నారు.

# పిట్లం గ్రంథాలయాన్ని సందర్శించిన చైర్మన్

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలకేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ చంద్రకాంత్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య ఏమిటి, వారికి ఎలాంటి సౌకర్యాలు అందుతున్నాయి, సమస్యలు ఏమిటి తదితర వివరాలను తెలుసుకున్నారు. సందర్శకుల కోరిక మేరకు మాస సంచికలు, వార్షిక సంచికలు తెప్పించడం జరుగుతుందని, గ్రంథాలయాల అభివృద్ధికి తోడ్పడతామని పేర్కొన్నారు. మొదటిసారి పిట్లం మండల కేంద్రానికి విచ్చేసిన గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌ను స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంబిగె హన్మండ్లు, జుక్కల్ నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఇంరోజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జొన్న మోహన్‌రెడ్డి, కుమ్మరి రాములు, అడ్వకేట్ రాంరెడ్డి, మరగల దయానంద్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు మారెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మాగి షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఆయా ఆటోలు, జీపుల డ్రైవర్లకు ఎస్సై శివకుమార్ రోడ్డు భద్రతపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వారితో మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా వాహనాలకు సంబందించి దృవపత్రాలు, ఫిట్‌నెస్ పేపర్లు, డ్రైవింగ్ లైసెన్సులు ప్రతీ డ్రైవర్ వెంట కలిగి ఉండాలన్నారు. మితిమీరిన వేగం వలన కలిగే నష్టాన్ని వారికి తెలియజేసి రోడ్డు భద్రతా నియమ, నిబందనలు పాటించి ప్రతీ ఒక్కరు క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటోలు, జీపుల డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమపై శిక్షణ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలకేంద్రంలోని ఇందిరా క్రాంతిపథం కార్యాలయంలో ఉపాధిహామీ పథకంలో 100 రోజుల పనిదినాలు పూర్తి చేసుకున్న వారికి ఉన్నతి ట్రైనింగ్‌లో భాగంగా పాడి పరిశ్రమపై శనివారం శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ వామన్‌రావు, కోర్సు డైరెక్టర్ ఆర్ఎస్ఈటీవై రామకృష్ణ, ఏపీఓ శివకుమార్, ఏపీఎం రాంనారాయణగౌడ్, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం విద్యార్థికి జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలకేంద్రానికి చెందిన విద్యార్థి శ్రీకాంత్‌రెడ్డికి జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి వచ్చినట్లు పాఠశాల అధ్యాపకబృందం శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపింది. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆంగ్లమాధ్యమంలో విధ్యనభ్యసిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి ఇటీవల జిల్లాస్థాయిలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్టులో పాల్గొని ద్వితీయ బహుమతిని అందుకున్నారు. దీంతో పాఠశాల అధ్యాపకబృందం, గ్రామపెద్దలు సైతం విద్యార్థిని అభినందించారు.

# గంగపుత్ర సంఘం అభివృద్ధికి తోడ్పాటునందిస్తా




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** గంగపుత్రుల సంక్షేమానికి, అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని తోకల సాయిలు అన్నారు. శనివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గంగపుత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లా సంఘం అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని, నాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానన్నారు. ముఖ్య సలహాదారులు బాలయ్య, పల్లికొండ నర్సయ్య మాట్లాడుతూ గంగపుత్రుల అభివృద్ధి కమిటీ జనరల్ బాడీ సమావేశం జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు తోకల సాయిలు అధ్యక్షతన నిర్వహించామన్నారు. అదేవిధంగా మత్స్యశాఖకు సంబంధించిన ఆర్పపల్లి భూమి ఆరు ఎకరాల 26 గుంటల భూమికి పోడు చేసి పట్ట పాసు బుక్‌లను మత్స్యశాఖకు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. డిచ్‌పల్లి ఫిష్ మార్కెట్ కోసం గత ప్రభుత్వం 50 లక్షల నిధులను కేటాయించినప్పటికీ దాని నుండి 25 లక్షలు నిధులువచ్చిన ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని వెంటనే పనులు ప్రారంభించాలని కమిటీలో తీర్మానించామన్నారు. ప్రభుత్వం ఏదైతే పారదర్శకంగా ఇందిరాక్రాంతి పథకం కింద సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లాకు ఒక మొబైల్ ఫిష్ వెహికిల్‌ను ప్రవేశపెట్టిందో దానిని జిల్లాకే పరిమితం కాకుండా ప్రతి మండలానికి ఒక వెహికిల్ ఇచ్చేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు. **నూతన కార్యవర్గం :** అధ్యక్షులు తోకల సాయిలు, ఉపాధ్యక్షులు మీసాల రవి, ప్రధాన కార్యదర్శి బాలగంగాధర్, కోశాధికారి దుంపల సుధీర్, కుమార్, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, లింగం, దుబ్బాక రవి, ఆనంద్, శంకర్, గంగారాం, పోతన్న, పోశెట్టి, నర్సయ్య, జి.నర్సయ్య, రాజేశ్వర్, గంగాధర్‌పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రొజెక్టర్ వితరణ



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మహ్మద్‌నగర్ మండలంలోని గున్కుల్ ప్రభుత్వ పాఠశాలకు శనివారం తన తండ్రి కోరమండల్ సాయాగౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు విద్యార్థుల సౌకర్యార్థం ప్రొజెక్టర్‌ను వితరణ చేశారు. ఈ ప్రొజెక్టర్ సహాయంతో విద్యార్థులకు డిజిటల్ పాఠాలు బోధించవచ్చునని, డిజిటల్ ద్వారా ఎంతో క్షుణ్ణమైన విషయాలు తెలుసుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కలకొండ నారాయణ, ఉపాధ్యాయుడు అనిల్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులను బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలో మైనార్టీ ఏరియాలో జరిగిన అవినీతి, అక్రమాలపై వార్తలు రాసిన జర్నలిస్టులను ఇంట్లోకి వచ్చి దాడి చేస్తామని, చంపుతామని బెదిరించిన వ్యక్తిపై రెండవ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై యాసర్ ఆరాఫత్ తెలిపారు. నగరంలోని రెండవ టౌన్ ప్రాంతానికి చెందిన అశ్వక్ అహ్మద్‌ఖాన్ గతనెలలో మార్నింగ్ టైమ్స్ దినపత్రికలో కొన్ని అవినీతి అక్రమాలపై వార్తలు రాశారు. ఈ విషయంలో హాఫీజ్ మహ్మద్ లాయిక్ ఖాన్ ఖిల్లా రోడ్డులోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశం ఏర్పాటు చేసుకుని అశ్వక్ అహ్మద్‌ఖాన్ ఇంట్లోకి వెళ్లి దాడి చేస్తామని బెదిరించిన వీడియో రిలీజ్ చేశారు. అంతేగాకుండా గతంలో షకీర్ హుస్సేన్ అనే యువకుడికి పట్టిన గతే పడుతుందని బెదిరించిన విషయంపై ఫిర్యాదు చేయటంతో హాఫీజ్ మహ్మద్ లాయక్ ఖాన్‌పై బిఎన్ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఆలయ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి విరాళం



**ప్రజాపక్షం/బాన్సువాడ:** బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలోని వెంకటేశ్వర, రుక్మిని పాండురంగ సమేత, జోడ్ హనుమాన్ ఆలయ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు అంజాద్‌ఖాన్ 11 వేల రూపాయలు విరాళం అందించి తన దాతృత్వాన్ని చాటారు. విరాళం అందించిన మైనార్టీ నాయకున్ని ఆలయ కమిటి సభ్యులు శాలువా జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగులూరి శ్రీనివాస్, విఠల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మంత్రి గణేష్, కౌన్సిలర్ బాడి శ్రీనివాస్, అంబర్‌సింగ్, బండి సాయిలు, రహీం తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండలో బాధితులకు అండగా ఉంటాం



**ప్రజాపక్షం/మోర్తాడ్:** బాల్కొండలో అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో బాధితులను ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించారు. బాల్కొండ మండల కేంద్రంలోని నడిమిగల్లికి చెందిన పల్లికొండ చిన్న నర్సయ్య ఇల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ముత్యాల సునీల్ కుమార్ వని వారం ఆ ఇంటిని పరిశీలించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారి కుటుంబానికి రూ. పదివేల ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఇందిరమ్మ ఇల్లు కేటాయించి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని ముత్యాల సునీల్ కుమార్ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల వారికి న్యాయ సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం




**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:** సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు న్యాయ సేవలు అందించడమే జిల్లా న్యాయసేవ సాధికార సంస్థ ప్రధాన లక్ష్యం, ఆ లక్ష్య సాధన కోసం పారాలీగల్ వాలంటీర్లుగా పనిచేస్తు న్యాయస్థానాల ప్రతిష్టను పెంపొందించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ జనరల్ సెక్రెటరీ, ప్రధాన న్యాయమూర్తి పద్మావతి అన్నారు. శనివారం స్థానిక కోర్టు సముదాయంలో పిపి గంగారెడ్డి స్మారక సమావేశ మందిరంలో పారా లీగల్ వాలంటీర్లు, ప్యానెల్ అడ్వకేట్లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సి, ఎస్టి వర్గాల ప్రజలకు న్యాయ సేవలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించాలని అన్నారు. బాల్య వివాహాలు, మహిళలపై దాడులు ఇతరత్రా విషయాలలో వారికి న్యాయం జరిగేలా పారా లీగల్ వాలంటీర్లు పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా పారా లీగల్‌వాలంటీర్లుగా వారి విధులు, దిశా నిర్దేశాన్ని, నూతన చట్టాలపై అవగాహన కల్పిస్తు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్, జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ బాధ్యులు రాజ్ కుమార్, జిల్లా లేబర్ అసిస్టెంట్ కమిషనర్ యోహాన్, న్యాయవాదులు మాణిక్ రాజ్, సీనియర్ పారా లీగల్ వాలంటీర్లు జీవన్‌రావు, నరసింహులు, పద్మసింగ్, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, ఏవో శైలజ, నాగరాజు, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో షీ టీం అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని మధుమలాంచ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ డివిజన్ షీ టీమ్ బి.విజయ్ కుమార్, సిహెచ్ గౌతమి లు మాట్లాడారు. మహిళలపై జరిగే నేరాల పట్ల 1సేప్ యాప్, డయల్ వంద, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు వివరించామన్నారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే తల్లిదండ్రులకు గాని పోలీస్ స్టేషన్‌లో గాని ఫిర్యాదు చేయాలని కోరారు. జెజె చట్టం, సైబర్ నేరాలను గూర్చి వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వద్నాల నరేందర్, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్నాక్స్ ఇవ్వాలని వినతి

**ప్రజాపక్షం/కోటగిరి:** ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ ఇవ్వాలని శనివారం మండల విద్యాశాఖ అధికారి శంకర్ కు పోతంగల్ మండలానికి చెందిన పదో తరగతి విద్యార్థులు, పలువురు స్థానికులు వినతి పత్రాన్ని అందచేశారు. ఈ మేరకు విద్యార్థులు మాట్లాడుతూ.. ఉదయం 8గంటలకు పాఠశాలకు వచ్చి సాయంత్రం వరకు ప్రత్యేక తరగతుల అనంతరం ఇంటికి వెళ్లే సరికి చీకటి అవుతుందన్నారు. గత సంవత్సరం లాగే స్నాక్స్ ను అందించాలని వినతి పత్రంలో వారు పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో స్థానికులు బజరంగ్, అశోక్‌లతో పాటు, విద్యార్థులు ఉన్నారు.

## సమగ్ర ఉద్యోగులకు సంఘీభావం

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** సమగ్ర శిక్ష ఉద్యోగులు 29 రోజులుగా నిరసన తెలుపుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ అన్నారు. శనివారం ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంల సంఘీభావం తెలిపారు. దీక్షలు చేస్తూ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. మండల విద్యాశాఖ కార్యాలయాల్లో వీరు లేని లోటు ఏర్పడుతుందని, ప్రభుత్వం వెంటనే వీరి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** తమ డిమాండ్ల సాధన కొరకు సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు గత 26 రోజులుగా సమ్మెబాట పట్టారు. వీరికి శనివారం నాడు నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు రామదాసు తనవంతు సహాయంగా 4000 ల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నిజాంసాగర్ మండలంలోని సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం సభ్యులు బి.శ్రీధర్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎం.వరలక్ష్మీ, పి.నర్సింలు, వెంకట్‌రామాగౌడ్, జె.రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సారంగాపూర్ మండలం కౌట్ల(బి) గ్రామానికి చెందిన దేవారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించాడు.మృతికి గల కారణాలను తెలుసుకున్నారు.వారివెంట బీజేపీ మండల అధ్యక్షుడు కరిపే విలాస్,సాహెబ్ రావు,మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

### ఎంఎల్ఎ పాల్వాయి హరీష్‌బాబు



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** ప్రతీ ఒక్కరూ చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ అధ్యాత్మీకతను అలవర్చుకోవాలని సిర్పూర్ ఎంఎల్ఎ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. శనివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం అంకుసాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా ధాన్య మందిర 17వ వార్షిక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ చాలా మంది యువత సద్గురు పూలాజీ బాబా అడుగుజాడల్లో నడిచి చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నారని అన్నారు. పూలాజీ బాబా మనల్నీ సన్మార్గంలో అధ్యాత్మికత వైపు నడిపారని, ప్రజలందరూ ఇలాంటి కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని సూచించారు. పూలాజీబాబా ఆధ్యాత్మీకవేత్తనే కాదని, మనల్నీ సన్మార్గం, మంచి మార్గంలో నడిపించే గురువుగా ప్రత్యేకగాంచారని అన్నారు. ఇప్పటికి ఆయన వ్యవస్థ, పీఠం ద్వారా ప్రేరణ, స్ఫూర్తి అందుతుందని ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరు పాలుపంచుకోవాలని అన్నారు. ఈనెల 3న సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకోవడం జరిగిందని, ఆమె ఎందరికో దారి చూపారని వారి ద్వారా కూడా స్ఫూర్తిని పొందాల్సిన అవసరం అందన్నారు. జ్యోతిబాపూలే భవనం 20 లక్షల రూపాయలు, 12 లక్షల రూపాయలతో అంగన్వాడీ సెంటర్ కొత్తగా మంజూరైందని అన్నారు. అదే విధంగా పలు గ్రామంలో పలు సీసీ రోడ్లు, లాలాల కొరకు ప్రతిపాదనలు పెట్టడం జరిగిందని త్వరలోనే వాటిని పూర్తి చేసేందుకు కృషిచేస్తామని అన్నారు. టైగర్ కారిడార్ పూరుతో ఇక్కడి ప్రజలను అటవీ శాఖ అధికారులు ప్రజలు కొంత ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిసిందని ఎవరు కూడా అధైర్య పడవద్దని అటవీశాఖ అధికారులతో మాట్లాడతానని అన్నారు. వందల సంవత్సరాల ఇక్కడి మట్టిని నమ్ముకుని ఉన్నారని, ఈ మట్టికి దూరంగా బ్రతకలేరన్నారు. పూలాజీ బాబా ధాన్య మందరి 17వ వార్షిక మహోత్సవం సందర్భంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ మహేందర్, సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్రచారి, మాజీ ఎంపిటిసి బికాస్ ఘరామి, హన్మంతు, చందు, తిరుపతి, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు మిత్ర సంఘ భవనానికి నిధులు మంజూరు

**ప్రజాపక్షం / మల్లాపూర్:** ప్రధాన మంత్రి మోదీ నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రాఘవపేట గ్రామంలోని మున్నూరు కాపు రైతు మిత్ర సంఘ భవనానికి ఎంపి నిధుల నుండి మంజూరైన నాలుగు లక్షల రూపాయల ప్రొసిడింగ్ పత్రాన్ని సంఘ సభ్యులకు అందజేశారు. నిధుల మంజూరుకు కృషి చేసిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవిందకు మున్నూరు కాపు రైతుమిత్ర సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ వడ్డెపల్లి శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్, జిల్లా నాయకులు సురేందర్ రెడ్డి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యాక్షులు ప్రశాంత్, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు దేశెట్టి భూమేష్, బూత్ అధ్యక్షులు కిరణ్ దేవేందర్, సంఘ సభ్యులు రాజేష్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మండలంలోని గుండంపల్లి గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజి నిర్మాణానికి స్థానిక నాయకులు శనివారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కాలనీవాసుల ఇబ్బందులు తొలగించేలా డ్రైనేజి నిర్మాణానికి పనులు ప్రారంభించడం సంతోషదాయకమని స్థానిక కాలనీ వాసులు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏఎంసి చైర్మన్ పుష్పలత నర్సయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాసం రాజ తిరుపతి, మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి, దేవయ్య, నాయకులు మిద్దె అంజయ్య, రాజేందర్, నారాయణ, పంచాయతీ కార్యదర్శి నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వాహనాల రాకపోకలపై ఆంక్షలు

**ప్రజాపక్షం/ నస్పూర్:** కవ్వాల్ రిజర్వ్‌డ్ ఫారెస్ట్‌లో వాహనాల రాకపోకలపై ఉన్న ఆంక్షలను పొడగించడం జరుగుతుందని, రాత్రి సమయంలో వాహనాల రాకపోకలకు అనుమతి ఉండని జన్నారం మండల ఇంచార్జ్ ఎఫ్ఆర్ఒ సుష్మారావు ఒక ప్రకటనలో తెలిపారు. కవ్వాల్ అభయారణ్యంలోని అటవీశాఖ చెక్ పోస్ట్‌లను రాత్రి గతంలో ఉన్న మాదిరిగానే రాత్రి 9 నుండి ఉదయం 6గంటల వరకు మూసి వేయడం జరుగుతుందన్నారు. వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా వాహనాల రాకపోకలకు అనుమతి ఉండదని, ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని ఆమె కోరారు.

## ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలి

**ప్రజాపక్షం/జైనూర్ :** ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని ఆసుపత్రి ఆవరణలో చెత్త, చెదారం పారేస్తే చర్యలు తీసుకుంటామని జైనూర్ సిఐ రమేష్ హెచ్చరించారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నాగర్ గోజే అశోక్ ఫిర్యాదు మేరకు మండల కేంద్రంలోని ఆసుపత్రిని జైనూర్ సిఐ, షన్ రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమీల్ తో కలిసి పరిశీలించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాల్లో స్థానికులు పారేస్తున్న చెత్తతో పరిసరాలు మురికిగా మారుతున్నాయని, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు.

# మండల, గ్రామ ఐక్య సంఘాల బైలా నిబంధనవాళిపై శిక్షణ తరగతులు

### జగిత్యాల జిల్లా సెర్ప్ ఆదనపు ప్రాజెక్టు డైరెక్టర్ చరణ్ దాస్

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల మండల కేంద్రంలో మండల సమాఖ్య సమావేశ మందిరములో శనివారం రోజున జగిత్యాల మండల, గ్రామ మహిళ సమాఖ్య ల సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా జగిత్యాల జి ల్లా సెర్ప్ ఆదనపు ప్రాజెక్టు డైరెక్టర్ చరణ్ దాస్ పాల్గొన్నారు. జిల్లా సెర్ప్ ఆదనపు ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లడుతూ సమావేశాల నిర్వహణ, బైలాలో మార్పులు, చేర్పులు, నా యకత్వ లక్షణాలు, మార్పిడి తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల మాక్స్ ఆక్ట్ చట్టం 1995 ప్రకారం ప్రస్తుతం కార్యక్రమాలు నిర్వహించేలా బైలాలో కొన్ని మార్పులు, చేర్పులు చేయడం జరిగిందని, ఇందుకోసం జిల్లా స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించారని, అట్టి శిక్షణ పొందిన సిబ్బంది శనివారం మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, సెర్ప్ సిబ్బంది ఇట్టి శిక్షణ పొందిన తర్వాత గ్రామ సంఘాలలో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని, అవగాహన కార్యక్రమాల తర్వాత జిల్లా నుండి లేదా మండల ప్రత్యేక పరిశీలకుల ఆధ్వర్యంలో కొత్త బైలా ప్రకారం గ్రామ సంఘాలలో స్వశక్తి సభ్యుల ఈ.సి.సభ్యులు, ఆఫీస్ బేరర్ల ఎంపిక ప్రక్రియ చెపెట్టేలా చూడాలని, జగిత్యాల జిల్లా సెర్ప్ ఆదనపు ప్రాజెక్టు డైరెక్టర్ చరణ్ దాస్ అన్నారు. ఇట్టి సమావేశంలో స్త్రీనిది ఆర్.యం. రాంనారాయణ, ఎపియం వి.గంగాధర్, సి.సి.లు. గంగారాం, సాగర్, రవీందర్, మరియా, గంగారాం, జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల సమాఖ్య అధ్యక్షురాళ్లు యం.సత్తవ్వ, డి.గంగజమున, జగిత్యాల మండల గ్రామాల వి.ఓ. అధ్యక్షురాళ్లు, వి.ఓ.ఏ.లు, సిబ్బంది హాజరయ్యారు.

## మున్సిపల్ అధికారుల వేధింపులు అరికట్టాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ ప్రాంతంలో భవన నిర్మాణానికి అనుమతులు తీసుకున్నప్పటికీ మున్సిపల్ అధికారులు డబ్బుల కోసం వేధింపులకు గురి చేస్తున్నారని బాధితుడు శనివారం రోజు మున్సిపల్ కార్యాలయం ఎదుట స్థానిక కౌన్సిలర్ మేడారం అపర్ణ ప్రదీప్ తో కలిసి పెట్రోల్ డబ్బాతో ఆందోళనకు దిగారు.గాంధీ చౌక్ కాలనీకి చెందిన చక్కరి రమేష్ అనే వ్యక్తి భవన నిర్మాణానికి గత ఏడాది జూన్ నెలలో మున్సిపాలిటీ నుంచి అన్ని అనుమతులు తీసుకున్నప్పటికీ టిపిఓ డబ్బుల కోసం డిమాండ్ చేస్తూ పనులు నిలిపివేస్తున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు.వేధింపులు ఆపకుంటే కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు.నిర్మల్ పట్టణంలోని ఏ అనుమతులు కావాలన్నా ముడుపులు చెల్లించాల్సిందేనని,మున్సిపల్ అధికారులు ఆగడాలను ఆపకుంటే పరిస్థితులు వేరు ఉంటాయని కౌన్సిలర్ హెచ్చరించారు.

## పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండలంలోని కలమడుగు వివేకానంద పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాలైన ఆహార పదార్థాలను తయారు చేసుకువచ్చి ఆహార పదార్థాల తయారీ విధానాన్ని, వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ గౌడ్, పాఠశాల ఇంచార్జ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ముక్కోటి వేడుకలకు మంత్రిని ఆహ్వానించిన విప్ అడ్లూరి

**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 10న జరగనున్న ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలకు హాజరుకావాల్సిందిగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరుతూ ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ శనివారం సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, వేద పండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, ముత్యాల శర్మలతో కలిసి అడ్లూరి స్వామివారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు.

### పలువురు మంత్రులను కలిసిన విప్

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ హైదరాబాద్‌పర్యటనలో భాగంగా శుక్రవారం, శనివారం నాడు పలువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గానికి సంబందించిన పలు అంశాలపై చర్చించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తం కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు తదితరులను అడ్లూరి కలుసుకున్నారు.

## ప్రజలకు అండగా 'ప్రజాపక్షం'

**ప్రజాపక్షం/అంతర్గాం :** సమస్యలను నిత్యం వార్త కథనాల ద్వారా ప్రచురితం చేస్తూ అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు అండగా ప్రజాపక్షం జాతీయ దిన పత్రిక నిలుస్తున్నదని అంతర్గాం ఎమ్పీడీవో ఎం.ఎ.అలీం అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ప్రజాపక్షం నూతన సంవత్సరం 2025 క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. పత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షణాధికారి కరుణాకర్, ప్రజాపక్షం గోదావరిఖని ఆర్‌సి ఇన్‌ఛార్జి పంజాల రాధాస్వామి గౌడ్, అంతర్గాం మండల రిపోర్టర్ సందూరి చంద్రమౌళి, రామగుండం రిపోర్టర్ కాంపెల్లి మల్లిఖార్జునస్వామి, పాలకుర్తి మండల రిపోర్టర్ దాసరి విష్ణుకుమార్‌లు పాల్గొన్నారు.

## లూయి బ్రెయిలీ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం అంధుల లిపి సృష్టికర్త లూయి బ్రెయిలీ 216 వ జయంతి వేడుకలను సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లూయి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు అంధులతో కలిసి అదనపు కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, అంధుల జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి లూయిలీ బ్రెయిలీ అని కొనియాడారు. లూయి బ్రెయిలీ లిపి కనుగొనడంతో అంధులు సైతం విద్య నేర్చుకోగలుతున్నారని తెలిపారు. అయన చేసిన కృషి వల్లనే అంధులు అనేక రంగాల్లో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. నేడు అంధులు విద్యను అభ్యసించి ఉద్యోగాల్లో స్థిరపడుటకు బ్రెయిలీ లిపియే ముఖ్య కారణమన్నారు. అంధులు నిరాశ చెందరేండా.బ్రెయిలీ లిపిని నేర్చుకుని జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎసిడిపిఓ నాగలక్ష్మి, సిడిపిఓలు, అంధులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న రెండు సెల్‌ఫోన్‌ల అప్పగింత



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** పోగొట్టుకున్న రెండు సెల్‌ఫోన్‌లను సిఇఐఆర్ టెక్నాలజి ద్వారా రికవరి చేసి శనివారం బాధితులకు అప్పగించినట్లు ఈస్‌గాం ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఈస్‌గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని కాగజ్‌నగర్ నగర్‌కు చెందిన నగేష్, విలేజ్ నెంబర్ వన్‌కు చెందిన నిమై వారి సెల్‌ఫోన్‌లను పోగొట్టుకుని ఈస్‌గాం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. మొబైల్స్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన ఈస్‌గాం ఏఎస్ఐ హీరామన్, కానిస్టేబుల్ నయీం, హెడ్ కానిస్టేబుల్ శంకర్‌ను ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ మొబైల్ పోయినా, దొంగిలించబడిన ఆందొళన చెందకుండా త్వరగా స్పందించి సిఇఐఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని తెలిపారు. ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.